క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని వినతి



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

తుని: ఏపీఎస్‌ఆర్టీసీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తులసీరామ్, గౌరవ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆ మేరకు తుని డిపో మేనేజర్ ఎస్.కిరణ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్ సర్క్యులర్ ప్రకారం జీతాలు చెల్లించడం లేదని, ఈఎస్‌ఐ పీఎఫ్ అమౌంట్ కార్మికుల ఖాతాల్లో జమ అవుతోంది లేనిది తెలియడం లేదని వివరించారు. కార్మికులకు సంవత్సరానికి ఒకసారి పీఎఫ్ఎస్ఏ రసీదులు ఇవ్వాలని, ప్రతి ఆరునెలలకోసారి పెరిగే డీఏతో కలిపి చెల్లించాల్సిన జీతం సర్క్యులర్ నోటీసుబోర్డులో పొందుపరచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, స్వీపింగ్, క్లీనింగ్ కార్మికులకు కాంట్రాక్టర్రే మెటీరియల్ ఇచ్చేటట్టు చూడాలని, ప్రతినెలా 10వ తేదీలోపు కార్మికులకు జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పట్టణాభివృద్ధికి సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటరావు

తుని: పట్టణాభివృద్ధికి సిబ్బంది సహకరించాలని ఇటీవల బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ వెంకటరావు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ పట్టణాభివద్ధికి సిబ్బందతా ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పాత కమిషనర్ బీజేఎస్ ప్రసాదరాజును సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఏలేశ్వరం: యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్ సీపీ నేత వరుపుల సూరిబాబు అన్నారు. ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సూరిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో సీఎం జగన్ ఆడుదాం ఆంధ్రా నిర్వహించారన్నారు. గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రాకు విశేష స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, వాగు బలరామ్, కోరాడప్రసాద్, తొండారపు రాంబాబు, కడింశెట్టి వాసు, సుంకర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సత్కారం

కోటనందూరు: ఎన్నికల బదిలీల్లో భాగంగా స్థానిక ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ ఇటీవల తణుకుకు బదిలీ అయ్యారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ విస్తరణాధికారి అరుణ్‌కుమార్ అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లగుడు శ్రీనివాసు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లగా ఎంపీడీఓ శర్మ అటు ప్రజాప్రతినిధులు, ఇటు సిబ్బందితో సమన్వయంగా ఉండి మండల ప్రజలకు అద్భుతమైన సేవలందించాలని కొనియాడారు. అనంతరం ఎంపీపీ లగుడు శ్రీనివాసు, ఏఎంసీ జిల్లా చైర్మన్ లంక ప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ శర్మను శాలువ, పూలమాలలతో సత్కరించారు.

రక్తదానం.. ఒకరికి ప్రాణదానం..

గండేపల్లి: రక్తదానం ప్రాణాపాయస్థితిలో జీవితాలను కాపాడుతుందని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.సుగుణారెడ్డి పేర్కొన్నారు. సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ నందు బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. సుగుణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవాభావం కలిగించేందుకే ప్రతి ఏడాది విద్యార్థులతో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేయిస్తున్నట్టు తెలియజేశారు. ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ ఎస్.లక్ష్మీరాజ్యం పుట్టినరోజు, ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం, ఫౌండర్స్‌డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 1251 మంది విద్యార్థులు, సిబ్బంది రక్తదానం చేసినట్టు తెలిపారు.

బీసీలకు అండగా నిలుస్తాం

ఏలేశ్వరం: బీసీలకు అండగా నిలుస్తామని టీడీపీ నియోజవర్గ కన్వీనర్ వరుపుల సత్యప్రభ అన్నారు. పట్టణంలో బుధవారం జయహో బీసీ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యప్రభ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే బీసీలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు మూది నారాయణస్వామి, వైభోగుల సుబ్బారావు, బెల్లాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

- ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు
- వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్తిపాడు నియోజకవర్గ కో -ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు

రౌతులపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ నెల మూడో తేదీన ఏలూరులో జరిగే 'సిద్ధం' సభను విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేదారిశెట్టి నాగేశ్వరరావుకు చెందిన రైసు మిల్లు ఆవరణలో వైఎస్సార్ సీపీ నేత, అన్నవరం ట్రస్టుబోర్డు మాజీ డైరెక్టర్ వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వరుపుల వైఎస్సార్ సీపీ శ్రేణులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన మీద ఉంచిన నమ్మకంతో తనకు నియోజవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి అత్యధిక మెజారీతో తనను గెలిపించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలకు సిద్ధం సభకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ కార్యకర్తలు చేరిక

పార్టీ విధివిధానాలు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా వరుపుల సుబ్బారావును నియమించడంతో మండలంలోని బంగారయ్యపేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కుర్రా దొరబాబు, మాదాసు నాగబాబు, ఆవాల శ్రీను, మాదాసు పెదకాపు తదితరులు పలువురు బుధవారం నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వీరందరికీ స్థానిక కేదారిశెట్టి నాగేశ్వరరావు రైసుమిల్లవద్ద జరిగిన సిద్ధం సభను విజయవంతం చేయాలని నిర్వహించిన కార్యకర్తలు సమావేశంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యకర్తలంతా ఐకమత్యంగా పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు సోమరౌతు భాస్కరబాబు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సీహెచ్‌వీవీ సత్యన్నారాయణ, సర్పంచ్‌లు రాపర్తి రామకృష్ణ, సర్నం శ్రీను, వడ్లశ సత్యనారాయణ, మాదాసు దొంగబాబు, పార్టీ నాయకులు పంతం బాబ్జి, సింగంపల్లి చిట్టిబాబు, జిగిరెడ్డి సత్తిబాబు, సైపురెడ్డి వెంకటరమణ, చెన్నాడ సత్తిబాబు, అంకంరెడ్డి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో నేడు వైఎస్సార్ సీపీ సమావేశం

ప్రత్తిపాడు: స్థానిక లయన్స్ కల్యాణ మండపం ఆవరణలో గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు వైఎస్సార్ సీపీ నాయకుల, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్టు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి తెలిపారు. ఏలూరులో ఈ నెల 3న నిర్వహించే 'సిద్ధం' బహిరంగ సభపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు విచ్చేసి దిశ నిర్దేశం చేస్తారన్నారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించిన వరుపుల సుబ్బారావు

ఏలూరు సభను విజయవంతం చేయండి

శంఖవరం: ఈ నెల 3న ఏలూరు నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని కత్తిపూడిలో మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సిద్ధం మహాసభపై పార్టీ శ్రేణులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజుబాబు,మండల కన్వీనర్ నరాల శ్రీను,సర్పంచ్‌లు ఈగల విజయదుర్గ, సకురు గుర్రాజు, ఎంపీటీసీలు దడాల సతీష్, జీలకర్ర వీష్ణు, పార్టీ నాయకులు గాబు కృష్ణ, గౌతు నాగు, గౌతు అర్జుబాబు, అడపా సోమేష్, కొండపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నీలాద్రిరావుపేటలో ...

గండేపల్లి: నీలాద్రిరావుపేటలో వైఎస్సార్ సీపీ నేతల సమావేశం బుధవారం జరిగింది. ఏలూరులో జరగనున్న సిద్ధం బహిరంగ సభకు వెళ్లేందుకు, రానున్న ఎన్నికల గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ములంపాక సురేష్, పార్టీ అధ్యక్షుడు కాకి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తొండంగి: అన్నయ్యపేట 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కన్‌స్ట్రక్షన్ పనుల నిమిత్తం గురువారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జగ్గంపేట ఈఈ రత్నాలరావు ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పైడికొండ, వేమవరం, యల్లయ్యపేట, జీఎం పేట, ఆనూరు, అద్దరిపేట, గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుని: పట్టణ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఈఈ కె.రత్నాలరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని 33కేవీ/11కేవీ ఫీడర్ల మరమ్మతులు, కొమ్మల తొలగింపు, రోడ్డు క్రాసింగ్, డబుల్ జంపరింగ్ పనులు జరుగుతున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ వార్డు నుంచి 30 వార్డుల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

నీలాద్రిరావుపేటలో రక్తదాన శిబిరం

గండేపల్లి: నీలాద్రిరావుపేటలో యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు యూత్ సభ్యులు తెలిపారు. మానవ సేవే-మాధవ సేవ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రక్తదాతలకు రూ.2 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఉదయం ప్రారంభంకానున్న ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ వీధిలో జరుగుతుందని, రక్తదానం కోసం 9912188848, 8297977374, 7981633001 నంబర్లకు సంప్రదించాలన్నారు.

జగన్ సీఎం కావాలని ప్రచారం



తునిలో పోతుల లక్ష్మణ్‌తో అమర్‌నాథ్‌రెడ్డి

తుని: వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన రామిరెడ్డి అమర్‌నాథరెడ్డికి సీఎం జగన్ అంటే ఎనలేని అభిమానం. అమర్‌నాథ్‌రెడ్డి విశాఖ శివారు దువ్వాడ ఫార్మాసిటీకి చెందిన లీ ఫార్మా ప్రైవేటు లిమిటెడ్‌లో 11 ఏళ్లుగా క్వాలిటీ విభాగంలో పని చేస్తూ గాజువాకలో నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రూ.40 వేలు జీతం వచ్చే ఉద్యోగాన్ని సైతం వదిలేసుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పల్లెల్లో విస్తృత ప్రచారం చేస్తున్నాడు. అందుకు తన ద్విచక్ర వాహనాన్ని తన ప్రచార రథంగా మార్చుకున్నాడు. ప్రచారంలో భాగంగా అమర్‌నాథ్‌రెడ్డి బుధవారం తుని మండలం ఎస్.అన్నవరంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా నివాసానికి చేరుకున్నారు. అక్కడ తుని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తను చేస్తున్న కార్యాచరణను లక్ష్మణ్‌కు వివరించారు. సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేవరకూ విశ్రమించేది లేదని చెప్పారు.

శ్మశానంలో బోరు నిర్మాణానికి శంకుస్థాపన



బోరు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

గోకవరం: పెంటపల్లి గ్రామంలో స్మశానవాటికలో పంచాయతీ నిధులతో ఏర్పాటు చేస్తున్న బోరు నిర్మాణానికి బుధవారం వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్తులు మాట్లాడుతూ శ్మశానవాటిక నిర్మాణానికి ఎంపీపీ నిధుల నుంచి రూ.6 లక్షలు మంజూరు చేసిన ఎంపీపీ సుంకర శ్రీవల్లికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గండికోట వెంకటరమణ, ఉప సర్పంచ్ దాకరపు ధర్మరాజు, బాదంపూడి ప్రకాష్, బోయినపల్లి గంగబాబు, గారబోయిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



ఏలేశ్వరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఏలేశ్వరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పట్టణ పరిధిలో బుధవారం రెండోవిడత నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక 8వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలని రెండో విడత జగనన్న సురక్ష ప్రారంభించిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా సురక్షను నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వైద్యుడు పాపారావు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, దేగల వెంకటరమణ, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోడి వ్యర్థాలు తరలిస్తున్న వ్యాన్ సీజ్



కోడి వ్యర్థాలను భూమిలో పాతిపెడుతున్న దృశ్యం

కిర్లంపూడి: చేపల చెరువులకు కోడి వ్యర్థాలు తరలిస్తున్న వ్యాన్ సీజ్ చేసినట్టు ఎస్సై షేక్ జబీర్ తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ బి.రాజేంద్ర మాట్లాడుతూ చేపల చెరువులలో కోడి వ్యర్థాలు వేస్తున్నారని, తద్వారా నీరు కలుషితమవుతుందని ఫిర్యాదులు అందాయన్నారు. చేరువుల నిర్వాహకులకు నోటీసుల జారీ చేసినా వారు తీరు మారలేదన్నారు. దీంతో బుధవారం మండల కమిటీ చేసిన ఆకస్మిక తనిఖీల్లో రామచంద్రపురంలో చెరువులకు కోడి వ్యర్థాలు, డ్రమ్ములు తరలిస్తున్న ఏపీ31టీఈ6231 వ్యాన్‌ను పట్టుకున్నామన్నారు. వ్యాన్‌లో ఉన్న వ్యర్థాలను జగపతినగరం మార్కెట్ యార్డు ఖాళీ ప్రదేశంలో గొయ్యితీసి పాతిపెట్టారు. మరోసారి కోడి వ్యర్థాల అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్షేత్రాధికారి కె.సురేష్, ఎం.మౌనికా, ఎస్‌కే జగదీశ్, వీఆర్ఓ నూకరాజు పలువురు ఉన్నారు.

ఉత్తమ సేవలకు గౌరవం



వీరవరంలో సూర్యభవానీ దంపతులను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

కిర్లంపూడి: పీహెచ్‌సీలో ఎఫ్ఎన్ఓగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సూర్యభవానీ సేవలు ప్రశంసనీయమని వైద్యులు పి.అరుణ అన్నారు. మండల పరిధి వీరవరం పీహెచ్‌సీలో బుధవారం పదవీవరమణ సభ ఏర్పాటు చేశారు. సూర్యభవానీతో పాటు ఆమె భర్త బజేనారాయణను ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు తెలిపారు. అనంతరం అదే ఆసుపత్రిలో బెస్ట్‌ఫార్మసిస్టుగా అవార్డు పొందిన కె.తాతారావును సిబ్బంది సత్కరించారు. వైద్యులు పి.రవికుమార్, సిబ్బంది డి.గంగాధరరావు, వి.జేమ్స్, పలువురు ఉన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం

మాజీ మంత్రి, జగ్గంపేట ఇన్‌చార్జి తోట నరసింహం



సమావేశంలో మాట్లాడుతున్న తోట నరసింహం

జగ్గంపేట: ప్రభుత్వం సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు నిర్వహించడంలో వలంటీర్ల సేవలు ప్రత్యేకమని, దీంతో వారికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, దానిని గుర్తించాలని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తోట నరసింహం అన్నారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యలయంలో నిర్వహించిన మండల వలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వ నిర్వహణలో ఎంతో కీలకంగా మారారని, సంక్షేమ పథకాలు పారదర్శకంగా లబ్ధిదారులకు అందడంలో వలంటీర్లే కారణమన్నారు. వారి సేవలు సమాజానికి అవసరమని అన్నారు. వలంటీర్లపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, పార్టీ నాయకులు అత్తులూరి సాయిబాబు, గఫూర్, జగాల్, గణపతి పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో విద్యార్థి ప్రతిభ



వంశీరాకేష్‌ను అభినందిస్తున్న ఎంపీపీ శ్రీనివాసు

కోటనందూరు: శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్టులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ చాటాడు. తుని రీజియన్ పరిధిలోని తుని, కోటనందూరు, రౌతులపూడి, తొండంగి మండలాల్లో 25 పాఠశాలల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 450 మంది విద్యార్థులు టాలెంట్ టెస్టుకు హాజరయ్యారు. మండలంలోని ఎస్సార్‌పేటకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అన్నంరెడ్డి వంశీరాకేష్ 50 మార్కులకు 43 మార్కులు సాధించి టాలెంట్ టెస్టులో మొదటి ర్యాంకు సాధించాడు. దీంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వంశీరాకేష్‌ను ఎంపీపీ లగుడు శ్రీనివాసు అభినందించారు.

ఉపాధ్యాయుడికి సత్కారం



వెంకటరమణ దంపతులను సన్మానిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

కోటనందూరు: పాతకొట్టాం జెడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎర్ర వెంకటరమణ బుధవారం పదవీ విరమణ పొందారు. అదే పాఠశాలలో యూటీఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. లోవదేవస్థానం మాజీ చైర్మన్ బొంగు ఉమారావు, ఉపసర్పంచ్ బొంగు గోపాలకృష్ణ, యూటీఎఫ్ ప్రతినిదులు వెంకటరమణ దంపతులను సత్కరించారు. శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. విశ్రాంత హెచ్ఎం లెక్కల స్వామినాయుడు, యూటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ



చిన్నారితో వ్యాయామం చేయిస్తున్న ఫిజియోథెరపిస్టు సోమేశ్వరరావు

కోటనందూరు: స్థానిక నాన్‌భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు బుధవారం ఫిజియోథెరపీ సేవలు అందించారు. ఫిజియోథెరపిస్టు టీఎస్ఎస్ సోమేశ్వరరావు చిన్నారులతో వ్యాయామాలు చేయించారు. చిన్నారుల ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత, వ్యాయామాల పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓలు శ్రీనివాస్, రామశేఖర్ పరిశీలించారు. ఐఈఆర్పీలు ఆర్ నారాయణరావు, ఎం.నాగగోవిందు పాల్గొన్నారు.

గుడి తాళాలు పగలగొట్టి నగదు చోరీ



ఆలయంలో వేలిముద్రలను సేకరిస్తున్న క్యూస్‌టీమ్ ఎస్సై ప్రశాంతి

కిర్లంపూడి: గుడిలోని డిబ్బీలలో ఉన్న నగదే ప్రథమ లక్ష్యంగా దుండంగులు రెచ్చిపోతున్నారు. మండల పరిధి సోమవరం ఏలేరు కాలువ, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి, శివాలయం, వేణుగోపాలస్వామి, దుర్గమ్మ అమ్మవారి, సాయిబాబా ఆలయాల్లో బుధవారం తెల్లవారు జామున చోరీ జరిగింది. ఉదయం అర్చకులు వచ్చేసరికి ఆలయ తలుపుల తాళాలు, బీరువాలు పగలు గొట్టి ఉండడంతో ఆలయ పెద్దలకు విషయాన్ని తెలియపరిచారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా జగ్గంపేట సీఐ లక్ష్మణరావు, కిర్లంపూడి ఎస్సై షేక్ జబీర్, ఎండోమెండ్ డిపార్ట్‌మెంట్ ఎంఈఓ జేఈ సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాకినాడ క్లూస్‌టీమ్ ఎస్సై ఎస్.ప్రశాంతి, డాగ్‌స్క్వాడ్ సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన ప్రదేశాలలో తనిఖీ చేసి, వేలిముద్రలు సేకరించారు. దీనిపై ఎస్సై షేక్ జబీర్‌ను వివరణ అడగగా గుర్తుతెలియని దుండంగులు ఆలయంలో బీరువా పగలుగొట్టి స్వామివారి బంగారం బొట్టు, అమ్మవార్ల వెండి కళ్ల దొంగలించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అంకిత భావంతో పనిచేయాలి




ప్రత్తిపాడు ఎంపీడీఓ కుమార్‌బాబును సత్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

ప్రత్తిపాడు: అంకితభావంగా పనిచేసే అధికారులు ఎప్పుడూ గుర్తింపు పొందుతారని ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ అన్నారు. ప్రత్తిపాడు ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు ఎన్నికల ప్రక్రియలో భాగంగా కృష్ణా జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం స్థానిక ఎంపీడీఓ కార్యాయలంలో జరిగిన వీడ్కోలు సభలో పలువురు ప్రసంగించారు. ఎంపీడీఓ కుమార్‌బాబు సేవాలను కొనియాడారు. ఎంపీడీఓను ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు, కార్యాలయ పరిపాలనాధికారి జె.శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి ద్విభాష్యం శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పినిశెట్టి ప్రకాష్, ఏనుగుపల్లి శేఖర్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు శాలువాలతోనూ, జ్ఞాపికలతోనూ ఘనంగా సత్కరించారు. తనకు జరిగిన సత్కారానికి ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌డీఆర్‌పీఎస్ నియోజకవర్గ కమిటీ ఏర్పాటు

కిర్లంపూడి: నేషనల్ దళిత్ పొలిటికల్ యాజిటేషన్ కమిటీ (ఎన్‌డీఆర్‌పీఎస్) జగ్గంపేట నియోజక వర్గం కమిటీ సభ్యులను సత్కరించారు. స్థానిక హరిజన పేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం జాతీయ అధ్యక్షుడు బి.స్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. జగ్గంపేట అధ్యక్షుడిగా బంగారు వెంకటరమణ, సెక్రటరీగా కట్టు సూరిబాబు, కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడిగా మూరా శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. బంగారు సింహాచలం, పాతిక వెంకటరమణ, బరే వీరనాగును కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పులగల రాజు, బెల్లపు విజయలక్ష్మి, దాశే వెంకట్ పలువురు ఉన్నారు.

న్యాయవాదుల నిరసన



ప్రత్తిపాడు అల్లూరి జంక్షన్‌లో న్యాయవాదుల ధర్నా

ప్రత్తిపాడు: ఇటీవల ప్రభుత్వం తీసుకువచ్చిన భూహక్కు చట్టం-2023 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్రత్తిపాడులో న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్) రాష్ట్ర అడ్ హక్ కమిటి కన్వీనర్ బుగత శివ ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి సీతారామరాజు జంక్షన్‌లో ధర్నా చేపట్టారు. ప్రజల ఆస్తులకు భద్రత లేని చట్టాన్ని రద్దు చేయాలని, ప్రజా వ్యతిరేక భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని వారు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఐలాజ్ సభ్యురాలు అవసరాల దేవి, ప్రజా సంఘాల నాయకులు తాడి నాగేశ్వరరావు, జంకల అప్పారావు, తూము చెల్లబాబు తదతరులు పాల్గొన్నారు. కాగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ పుల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు రిలే దీక్షలు చేపట్టారు.



ఏలేశ్వరం: పచ్చని పంట పొలాలకు మంచు తెర కమ్ముకుంది. పసి పిల్లాడిని తల్లి తన ఒడిలో దుప్పటితో దాచుకున్నట్టుగా ఈ పంట పొలాలను మంచు దుప్పటిగా కమ్మేసుకుంది. గత రెండు రోజులుగా చలితీవ్రత ఎక్కువగా ఉంది. మంచు కురవడంతో రహదారులు కనిపించక వాహనదారుల ఇబ్బంది పడినా పంట పొలాలను తాకుతున్న మంచు ఎంతో ఆహ్లాదకరంగా కనువిందు చేసింది. ఇలా యర్రవరం గ్రామంలో బుధవారం ఉదయాన్నే పొలాలపై మంచు కప్పుకోవడంతో ప్రకృతి రమణీయంగా కనిపించింది.

మిత్రుడికి ఘన నివాళి

కిర్లంపూడి: మిత్రుడు వర్ధంతిని సందర్భంగా కిర్లంపూడిలో మిత్రబృందం ఘన నివాళులు అర్పించారు. కిర్లంపూడికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు శరకణం జాన్‌బాబు అకాల మరణం పొందాడు. బుధవారం జాన్‌బాబు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తోట నవీన్, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, పెనగంటి రాజేష్ తదితరులు ఉన్నారు.